# వ్యాయామంతో మధుమేహం దూరం

**పుత్తూరు, న్యూస్‌టుడే:** చక్కటి వ్యాయామం పాటిస్తే మధుమేహ వ్యాధి దరిచేరదని వేలూరు సీఎంసీ డాక్టర్ దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు సీఎస్ఐ చర్చిలో వైఎంసీఏ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి ఏ వయస్సు వారికైనా ఎప్పుడైనా రావచ్చన్నారు. వ్యాధి లక్షణాలు స్పష్టంగా బయటికి కనబడకపోయినా ప్రధాన అవయవాలపై ప్రభావం ఉంటుందన్నారు. ఆహార నియమాలు పాటిస్తూ తగిన వ్యాయామం వల్ల వ్యాధికి దూరంగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సెల్వరాజ్, కార్యదర్శి అగస్టియన్ శామ్యూల్, ఉపాధ్యక్షులు భక్తశీలన్, కోశాధికారి మార్టిన్, ఫాస్టర్ సత్య సుందర్, డాక్టర్ ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వేలూరు సీఎంసీ డాక్టర్ దయానంద్